క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

కడ్తాల్: కానుగుబావితండాలో నిర్మిస్తున్న తుల్జాభవానీ మాత ఆలయ నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన వ్యాపార వేత్తలు వెంకటేశ్ రూ.1.25లక్షలు, మోహన్‌రావు రూ.25 వేలు, రాజేందర్ రూ.11 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బీక్యానాయక్, బీచ్యానాయక్, పాండునాయక్, నర్సింగ్, దేవులా, శ్రీను, చందర్, లక్ష్మణ్, రవి, శ్రీకాంత్, సిద్ధూ, అఖిల్, సురేశ్ తండా నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య చికిత్స అందించేందుకు సహాయం అందజేస్తుందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల కేంద్రానికి చెందిన గురిగళ్ల మంజులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరయింది. ఈ మేరకు ఆదివారం బాధిత కుటుంబానికి ఆయన చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు లక్ష్మయ్య, సత్యంయాదవ్

ప్రజా సమస్యలపై సీపీఎం సర్వే


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

యాచారం: మండల పరిధి చింతపట్ల గ్రామంలో ఆదివారం సీపీఎం శ్రేణులు ఇంటింటి సర్వే చేశారు. మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య ఆధ్వర్యంలో ఐదు, ఆరు వార్డుల్లో తిరిగి.. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ కాల్వలు, సీసీరోడ్లు, పేదలకు ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను ప్రజలు తెలపగా.. ఆయా సమస్యలపై ఎంపీడీఓ, ఎంపీఓలకు ఫిర్యాదు చేస్తామని జంగయ్య తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, పద్మ, సత్యం, గిరికాంత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం


సహాయం అందజేస్తున్న దాతలు

ఇబ్రహీంపట్నం రూరల్: తులేకలాన్ గ్రామానికి చెందిన కోడూరి బాష ఇటీవల చనిపోయాడు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కోడూరి బ్రదర్స్ అండగా నిలిచారు. ఈ మేరకు ఆదివారం రూ.93 వేలు అందజేశారు.

గురుకుల పాఠశాల పరిశీలన


విద్యార్థులతో మాట్లాడుతున్న రవి

ఇబ్రహీంపట్నం: చర్లపటేల్‌గూడ సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం బాలల న్యాయ సేవల విభాగం జిల్లా సభ్యుడు సీహెచ్ రవి సందర్శించారు. శుక్రవారం పాఠశాల భవనంపై నుంచి ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై ఆయన తోటి విద్యార్థులతో ఆయన మాట్లాడి.. ఘటన గురించి ఆరా తీశారు. తల్లిదండ్రులపై బెంగతోనే బాలిక అఘాయిత్యానికి పాల్పడిందని తెలిపారు. అనంతరం వంట గదిని తనిఖీ చేశారు. సామగ్రిని పరిశీలించారు. నాణ్యతతో కూడిన భోజనం పెడుతున్నారా అని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు.

అధ్వానం.. అంతర్గత రోడ్లు

- గుంతల దారులు.. పేరుకుపోయిన చెత్త
- ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలు


సందబావి రోడ్డుపై ఏర్పడిన గోతులు

ఆమనగల్లు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రహదారులే కాదు.. అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. దానికితోడు లోపించిన పారిశుద్ధ్యంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆమనగల్లు పట్టణంలోని పలు కాలనీల రోడ్లు చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారాయి. గోతులు ఏర్పడి ఇళ్ల మధ్యే నీరు నిలిచి తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వలన చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. అసలే సీజనల్ వ్యాధుల కాలమని, ఆపై నెలకొన్న అపరిశుభ్రత కారణంగా దోమలు, ఈగలు పెరిగి.. డెంగీ, మలేరియా చుట్టుముట్టే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, రోడ్లకు మరమ్మతు పనులు చేయించడంతో పాటు.. పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరుతున్నారు.


గుర్రంగుట్ట సమీప రోడ్డుపై నిలిచిన నీరు


పోస్టాఫీసు కాలనీ దుస్థితి


బురదమయంగా ఆదర్శనగర్ కాలనీ

సింగిల్ విండోల పదవీకాలం పొడిగింపు


ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించిన సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ తదితరులు

- హర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం
- ఎమ్మెల్యే కసిరెడ్డికి సన్మానం

ఆమనగల్లు: సింగిల్ విండోల పదవీ కాలం పొడిగించడంతో పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావ్, ఎంపీ మల్లురవిలకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో ఆదివారం కలిసి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్, వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు ఉన్నారు. ఇందులో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాట నర్సింహ, డైరెక్టర్ జోగు వీరయ్య, వెంకటయ్య, దోళ్యానాయక్, సేవ్యనాయక్, రమేశ్, వికాస్, సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్ తదితరులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కడ్తాల్: మండల పరిధి గోవిందాయిపల్లి తండా, మక్తమాధారం, గోవిందాయిపల్లి గ్రామ పంచాయతీలలో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించనున్నారని ఎంపీడీఓ సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు మక్తమాధారంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న జీపీ భవనం, గోవిందాయిపల్లితండాలో రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేయనున్నారని పేర్కొన్నారు. గోవిందాయిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

ఆమనగల్లు: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో తలకొండపల్లి తహసీల్దార్ రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కడ్తాల్: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ అన్నారు. మండల పరిధి రావిచేడ్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.12 లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను ఆదివారం వారు పరిశీలించారు. ఇదిలా ఉండగా.. గ్రామంలో ఇటీవల మారెళ్ల కృష్ణయ్య మృతి చెందాడు. ఈ మేరకు వారు.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు రూ.5 వేలు, సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీను రూ.5 వేలు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు జనార్దన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, మహ్మద్, బీరప్ప, యాదగిరి ఉన్నారు.

స్థానిక సమరానికి సమాయత్తం కండి

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్


జైపాల్‌యాదవ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్: స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా సోమవారం జైపాల్‌యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకొని సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి తదితరులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ ఎల్‌ఎన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు లచ్చిరామ్‌నాయక్, నాయకులు రామకృష్ణ, వీరయ్య, ఎల్లగౌడ్, శంకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే అభివృద్ధి

యాచారం: ప్రజాపాలనతోనే పేదల అభివృద్ధి సాధ్యమని, అందుకే వారు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారని నల్లవెల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఈదులకంటి లక్ష్మీపతిగౌడ్ అన్నారు. వివిధ పార్టీ చెందిన పలువురు శ్రేణులు ఆదివారం ఆయన సంక్షంలో అధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, రుణమాఫీ తదితర పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో సబావట్ హునా, లౌద్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, వెంకటయ్య, శ్రీశైలం, హరికిషన్, రమేష్, వంశీ, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో నాయకులు

విత్తన గణపతిని పూజిద్దాం

ఇబ్రహీంపట్నం: విత్తన గణపతిని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్‌కుమార్ అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్, హరితసేన వ్యవస్థాపకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తన గణపతి విగ్రహాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఆదివారం ఆయన అందజేశారు.


కిషన్‌రెడ్డికి విగ్రహం అందజేస్తున్న రాజ్‌కుమార్

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

ఇబ్రహీంపట్నం: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను జరుపుకోవాలని ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. ఆదివారం దండుమైలారం గ్రామంలో గణేశ్ మండపాల నిర్వాహకులతో ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సున్నిత గ్రామమైన దండుమైలారంలో నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, ఏమైనా సమస్యలు ఎదురైనా పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో పల్లెలు

- పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం
- సీపీఎం జిల్లా నాయకుడు జగన్

ఇబ్రహీంపట్నం రూరల్: సమస్యల వలయంలో పల్లెలు కొట్టుమిట్టాడుతున్నాయని, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా నాయకుడు జగన్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధి పోల్కంపల్లి అనుబంధ గ్రామం ఎన్గల్‌గూడలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం జగన్ మాట్లాడారు. స్థానిక ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి ఏడాది గడిచినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో పల్లెల్లో సమస్యలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. కొరవడిన అధికారుల పర్యవేక్షణతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పారిశుద్ధ్యం లోపించిందని, తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించడమే సరైన పరిష్కారం మార్గమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు నర్సింహ, యాదయ్య, సీనియర్ నాయకులు యాదయ్య, దానయ్య, ప్రభాకర్, గూడెం అశోక్, రాములు, శేఖర్, కరుణాకర్‌రెడ్డి, బాల్‌రాజ్, యాదగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.


మురుగు కాల్వను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నిరంతరం ప్రజాసేవ

ఇబ్రహీంపట్నం రూరల్: నిరంతరం సామాజిక సేవే లక్ష్యంగా పని చేస్తానని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి అన్నారు. మండల పరిధి పోచారం, ఉప్పరిగూడ, శేరిగూడ, దండుమైలారంలలోని ప్రధాన దేవాలయాలకు ఆయన సొంత డబ్బుతో రథాలను వితరణ చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నర్సింహారెడ్డి, భగీరథ సాగర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ఐలేష్, శేఖర్, నర్సింహ, చంద్రశేఖర్, గోపాల్, గొరిగే రమేష్, సురేందర్ రెడ్డి, ఆర్మీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ అండతోనే కూల్చివేతలు

ఇబ్రహీంపట్నం రూరల్: అధికార పార్టీ అండతోనే ఆలయ ప్రహరీని హైడ్రా కూల్చివేసిందని కుర్మసంఘం నాయకులు ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీలో బీరప్ప దేవాలయం వెనకాల నిర్మించిన ప్రహరీని కూల్చివేసిన ప్రదేశాన్ని వారు ఆదివారం పరిశీలించి మాట్లాడారు. చక్రదర్ వెంచర్‌కు ఆలయానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. వెంచర్ యాజమాన్యం తప్పుడు రోడ్డును చూపించి, ప్లాట్లుగా విక్రయించారని ఆరోపించారు. నక్ష రోడ్డు ఎక్కడా లేదన్నారు. హైడ్రా అధికారులు కనీస అవగాహన లేకుండా ఎలా కూల్చి వేస్తారని ప్రశ్నించారు. ఆ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. పెద్దకుర్మ జమ్మ శ్రీశైలం, బాలం యాదగిరి, జంగయ్య, రాజు, బీరప్ప, శివ, శ్రీనివాస్, వెంకటేశ్, భాస్కర్, సతీష్, అంజయ్య పాల్గొన్నారు.


ప్రహరీని పరిశీలిస్తున్న కుర్మ సంఘం నాయకులు

గ్రామకంఠ స్థలంపై ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం రూరల్: గ్రామకంఠం స్థలాన్ని కొందరు కబ్జా చేశారని చింతపల్లిగూడ పట్టణ ప్రజలు ఆరోపించారు. ఆదివారం వారు.. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఫిర్యాదు చేశారు. సంజీవ, గణేశ్, శేఖర్, ముత్తయ్య, మల్లయ్య, స్వామి, అమరేందర్, నర్సింహ, రమేష్, అరవింద్‌లు ఉన్నారు.

వంతెన వేయరు.. కష్టాలు తీర్చరు

మొగుళ్లవంపు కుంట నిండింది. బైపాస్ రోడ్డు వరద నీటిలో మునిగింది. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఏటా ఇదే సమస్య పునరావృతం అవుతోంది, అయినా ప్రజా సమస్యలు పట్టించుకునే వారు లేరని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంతెన రాదు. రవాణా కష్టాలు తీరవని వాపోతున్నారు.

- మొగుళ్లవంపు కుంటకు జలకళ
- నీట మునిగిన బైపాస్
- రాకపోకలకు అంతరాయం


నాగన్‌పల్లి వెళ్లే మార్గం(బైపాస్)పై వరద

ఇబ్రహీంపట్నం: వానాకాలం వచ్చిందటే చాలు హైదరాబాద్- నాగార్జునసాగర్ ప్రధాన రహదారులను కలిపే బైపాస్ రోడ్డుపైకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఉధృతి తగ్గేంత వరకు ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోతాయి. ఇబ్రహీంపట్నం నుంచి నాగన్‌పల్లి రహదారిలో శ్రీ సంగమేశ్వర ఆలయం వద్ద మొగుళ్లవంపు కుంట ఉంది. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు నాగార్జునసాగర్ నుంచి నగరానికి తరలించే కృష్ణాజలాల పైపులైన్ల రహదారి(బైపాస్) ఈ కుంట పక్క నుంచే తీశారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలతో కుంట నిండి.. బైపాస్ రోడ్డు నీట మునిగింది. ఇదే సమస్యతో ఏటా ఇబ్బంది పడుతున్నామని, పైపులైన్ రోడ్డు నిర్మాణ సమయంలో వంతెన నిర్మించి ఉంటే.. ఈ పరిస్థితులు వచ్చేవి కాదని స్థానికులు వాపోతున్నారు.

రాకపోకలు బంద్

ఖానాపూర్ గ్రామ సమీపం నుంచి కొహెడ క్రాస్ రోడ్డు వరకు ఈ బైపాస్ మార్గం గుండా వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇబ్రహీంపట్నం పట్టణంలోకి రాకుండా రాయపోల్, నోముల, మంచాల, ఖానాపూర్, దండుమైలారం, రాయపోల్ నుంచి నిత్యం ప్రయాణం చేసేవారికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో చిన్నపాటి వర్షం కురిసినా.. మొగుళ్లకుంట నిండి రోడ్డుపై వర్షపు చేరడంతో ఈ మార్గం మూసుకుపోతుంది. ఏటా కేవలం మూడు, నాలుగు నెలలు మాత్రమే ఈ బైపాస్ రవాణాకు సౌకర్యంగా ఉంటుంది. మిగతా రోజుల్లో చుట్టూ తిరిగిపోవాల్సిందే. ఇది తెలియన వారు.. లోతు తెలియక ఆ మార్గం గుండా వెళ్లిన వారు ప్రమాదం కొని తెచ్చుకుంటున్నారు.

బ్రిడ్జి నిర్మించాలి



ఏటా వర్షాకాలంలో మొగుళ్లవంపు కుంట నిండి బైపాస్ రోడ్డుపై నీరు చేరుతుంది. దీంతో రవాణాకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. పక్క నుంచి వంతెన నిర్మించి, ప్రజా రవాణా కష్టాలు తీర్చాలి.

–అశోక్, ఇబ్రహీంపట్నం

కష్టాలుండేవి కావు



కుంట నిండిన ప్రతిసారి ఈ మార్గం జలమయం అవుతోంది. దీంతో సమీపాన ఉన్న వ్యవసాయ బావులకు రైతులు వెళ్లలేక పోతున్నారు. పైపులైన్ నిర్మాణ సమయంలో వంతెన నిర్మించి ఉంటే.. ఈ కష్టాలు వచ్చేవి కావు.

– మహేందర్, బీజేపీ పుర అధ్యక్షుడు